క్లుప్తంగా

ఆంజనేయస్వామికి ఆకుపూజ

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం అర్చకులు ఆకుపూజ ఘనంగా నిర్వహించారు. ప్రధానాలయంతో పాటు విష్ణు పుష్కరిణి, పాత గుట్ట ఆలయంలో ఆంజనేయస్వామికి సిందూరం, పాలతో అభిషేకం చేశారు. ఆ తర్వాత తమలపాకులతో ఆకుపూజ చేశారు. ప్రధానాలయంలో స్వయంభూవులకు నిత్య పూజలు శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. వేకువజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాత సేవ తదితర కైంకర్యాలు గావించారు. ప్రాకార మండపాల్లో సుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం జరిపించారు. సాయంత్రం జోడు సేవల పూజలు చేశారు. రాత్రికి స్వామి, అమ్మవార్లకు శయనోత్సవం జరిపించి ఆలయాన్ని ద్వార బంధనం చేశారు.

సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం


అన్నదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

చౌటుప్పల్ : సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు మంచికంటి భాస్కర్‌గుప్త, సోమవరపు సత్తయ్య, కాంసెట్టి చంద్రశేఖర్, పాలడుగు వెంకటేశం, ఉప్పల కృష్ణ, భువనగిరి శ్రీనివాస్, దాచేపల్లి రాజు, నాంపల్లి శ్రీనివాస్, దాచేపల్లి విజయ్‌కుమార్, శ్రీనివాస్, టి.శ్రీనివాస్, ప్రభాకర్, భాస్కర్, నర్సింగరాజు, రమేష్, అశోక్, రఘురాములు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

యాదగిరిగుట్ట రూరల్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవాలన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట స్టేషన్ హౌజ్ ఆఫీసర్ భాస్కర్ పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

ఆత్మకూరు(ఎం): ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవాపురంలో చేనేత కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చింతకింది సోమరాజు, నాగేష్, అరుణ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ఆలేరు: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఆలేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కొలనుపాకలో గ్రామంలో సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే వీడియోలు, ఆడియో సందేశాలకు స్పందించొద్దన్నారు. వాట్సాప్‌ల్లో వచ్చే అనవసరమైన లింక్‌లను క్లిక్ చేయొద్దని, అనుమానం ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రజీకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : డ్రగ్స్ నియంత్రణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పట్టణ ఇన్స్‌పెక్టర్ రమేష్‌కుమార్ అన్నారు. భువనగిరిలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ తరగతులలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్‌కు విద్యార్థులు సులభంగా ఆకర్షితులవుతున్నారన్నారు. విద్యా సంస్థలు విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ విక్రయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల భవనం పనులు ప్రారంభించాలి

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్టకు మంజూరైన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూన్‌లో జరిగే జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలన్నారు. అనంతరం రాజకీయ శిక్షణ తరగతుల ఆహ్వాన కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడిగా కల్లూరి మల్లేషం, అధ్యక్షుడిగా బబ్బూరి పోశెట్టి, ప్రధాన కార్యదర్శిగా నూకల భాస్కర్, కోశాధికారిగా ఎస్‌కే. షరీఫ్, వెంటకేశం, మీడియా ఇన్‌చార్జ్‌గా నర్సింహఎన్నికయ్యారు. సమావేశంలో స్వామి, రాములు, లింగం, నర్సింహ, శ్రీను, సత్యనారాయణ, శంకర్, మాధవి, అరుణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా గుంతలే..

- అధ్వానంగా చౌల్లరామారం – జానకీపురం రోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరమ్మతులు చేయాలని వేడుకోలు

అడ్డగూడూరు : మండలంలోని చౌల్లరామారం నుంచి చిన్నపడిశాల మీదుగా జానకీపురం వెళ్లే రోడ్డుపై అడుగడుగున గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. వలిగొండ– తొర్రూర్ రహదారి నుంచి చౌల్లరామరం, చిన్నడిశాల, జానకీపురం వరకు సుమారు ఇరువై ఏళ్ల క్రితం బీటీ రోడ్డు వేశారు. రోడ్డు వేసిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో బీటీ రోడ్డంతా పూర్తిగా ధ్వంసమైంది. కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఆయా గ్రామాల ఈ రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో గుంతలు కన్పించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డుపై ఎదురుగా మరో వాహనం వస్తే ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. మూల మలుపుల వద్ద ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు.


కంకర తేలి అధ్వానంగా ఉన్న చౌల్లరామారం - జానకీపురం రోడ్డు

రద్దయిన బస్సు..

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుంచి చౌల్లరామారం, చిన్నపడిశాల మీదుగా జానకీపూరం గ్రామానికి అక్కడి నుంచి భువనగిరి బస్సు సౌకర్యం ఉండేది. కాగా రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఈ బస్సు సర్వీసును రద్దు చేశారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రైవేటు వాహనాలపై ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డుకు మర్మతులు చేపటాలని పలువురు కోరుతున్నారు.


చిన్నపడిశాల సమీపంలో ఇలా..

ఇబ్బందులు పడుతున్నాం



చౌల్లరామారం – జానకీపురం గ్రామాల మధ్య రోడ్డు అడుగడుగునా గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈరోడ్డుపై ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డును పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. అధికారుల , పాలకుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదు. రోడ్డుకు మర్మతులు చేయించాలని కోరుతున్నాం.

– పాలబిందాల వెంకన్న, జానకీపురం

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ఉపాధిహామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య, సహాయ కార్యదర్శి చొక్కా కుమారీలు అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధిహామీ కార్మికులు పనిచేసే ప్రదేశంలో వారిని కలిసి ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీలత, లక్ష్మమ్మ, కవిత, పద్మ, ప్రమీల, మనెమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

వలిగొండ : ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 30న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పులిగిల్ల, కేర్చుపెల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, దొడ్డి బిక్షపతి, వేముల అమరేందర్,కొమ్మిడి సత్తిరెడ్డి,చిన్నం అంజమ్మ,అలివేలు, పద్మమ్మ,నరసింహ, అండాలు,యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఉపాధిహామీ కూలీలతో కలిసి ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ పిలుపునిచ్చారు. మోత్కూరు పట్టణంలోని సుందరయ్య కాలనీలో ధర్నాకు సంబంధించిన కర పత్రాలను మంగళవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు కూలి రూ.600 ఇవ్వాలని, 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మున్సిపల్, పట్టణాలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తూ కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు లక్ష్మి, సావిత్రి, తౌహెర, మల్లమ్మ, మమత, నాగయ్య, వజ్రమ్మ, మంగమ్మ, ప్రణవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు సురక్షితం


మోత్కూరు : గర్భిణికి పౌష్టికాహార కిట్ అందజేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

మోత్కూరు : ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు సురక్షితంసురక్షితమని యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ అన్నారు. అమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా జూన్ నెలలో డెలివరికి ఉన్న గర్భిణుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగే సాధారణ ప్రసవాల ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ హేమంత్‌కుమార్ గర్భిణులకు పోషకాహారాలను, పండ్లను అందజేశారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీఓ డి.బాలాజీ, ప్రత్యేకాధికారి పి.యాదయ్య, వైద్యాధికారి హేమంత్‌కుమార్, సీడీపీఓ జోత్స్న, ఫార్మాసిస్టు కె.శ్రీనివాస్, సీహెచ్‌ఓ దేవకి, సూపర్‌వైజర్ ఊర్మిళ, వెంకన్న, ఎంఎల్‌హెచ్‌పీలు స్వప్న, దివ్య, ఊర్మిళ, త్రివేణి, సుష్మలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలను ప్రోత్సహించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలను ప్రోత్సహించాలని తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అమ్మ భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మెహర్‌నగర్ గ్రామానికి చెందిన గర్భిణి పావురాల సుస్మితకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ గర్భిణులు ఆకుకూరలు, పాలు, పప్పు దినుసులు, ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలోని జెడ్పీ హై స్కూల్ 1994–95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అండెం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీనివాస్, ఎడిజర్ల భూపాల్, గార్లపాటి భాను ప్రకాష్, నరేష్ రెడ్డి, మాధవ రెడ్డి, వరిగంటి కుమార్ జెల్లి శ్రీనివాస్, వెంకట్‌రామ్ రెడ్డి, మందా భుజగేందర్, వాకిటి శేఖర్ రెడ్డి, జంగారెడ్డి, శశికాంత్, అనిత, విజయలక్ష్మి, శైలజ, షరీఫా, సుగుణ, మహేశ్వరి పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్

యాదగిరిగుట్ట రూరల్ : ప్రీమియర్ కంపెనీ కార్మికుల ప్రాణాలతో యాజమాన్యం చెలగాటమా డొద్దని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోటకొండూర్ మండలం కాటేపల్లిలోని ఎక్స్‌ప్లో జివ్ పరిశ్రమలో జరిగిన పేలుడు ప్రమాదంలో కార్మికులు మృతి చెందిన ప్రభుత్వాధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, సీనియర్ నాయకులు తిరుమల రెడ్డి, కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, భానుచందర్, నరేష్, భాస్కర్‌రెడ్డి, అశోక్, రాధా, రాజమణి, వంశీ, సురేష్, శివ, శ్యామ్, ప్రవీణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉట్కూరి అశోక్ గౌడ్

గడువులోపు ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి : జెడ్పీ సీఈఓ

బీబీనగర్: ఇందరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అధికారులను ఆదేశించారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం నర్సరీ, కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు హరిశివకుమార్, కార్యదర్శి వెంకటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ ఉన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారులను విస్మరించిన ప్రభుత్వం


సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్

చౌటుప్పల్ : గొర్రెలు, మేకల పెంపకందారులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం విస్మరిస్తోందని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిల్లె గోపాల్ ఆరోపించారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీవాలకు ప్రభుత్వమే ఉచితంగా నట్టల నివారణ మందు వేయాలని కోరారు. పెంపకందారుల సమస్యల పరిష్కారం కో సం పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం మండల కార్యదర్శి కొండె శ్రీశైలం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బండారు నర్సింహ, జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ప్రతినిధులు శ్రీశైలం, రాజు, నర్సింహ, వెంకటేష్, రాజు, రాజేష్, యాదయ్య, జంగయ్య, అయిలయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీకి మరమ్మతులు


పైప్‌లైన్ లీకేజీ వద్ద తీసిన గుంత

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి వెళ్లే దారిలో మెయిన్ రోడ్డుపై మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో నీరు వృథాగా పోతుండడంపై మంగళవారం సాక్షి దిన పత్రికలో వృథాగా భగీరథ నీరు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మిషన్ భగీరథ, మున్సిపల్ సిబ్బంది పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేశారు.

వాహనాల తనిఖీ

వలిగొండ : మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని ఐదు ద్విచక్రవాహనాలను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం


భూదాన్‌పోచంపల్లి : రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్త చంద్రమోహన్

భూదాన్‌పోచంపల్లి : పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ బాలచంద్ అన్నారు. మంగళవారం మండలంలోని వంకమామిడి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్రజని, భాస్వరం రసాయన ఎరువులను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సుర్వి సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్మన్ పద్మారెడ్డి, ఏఓ శైలజ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ సుర్వి వెంకటేశ్‌గౌడ్, జింక జంగయ్య, మల్లయ్య, ఏఈఓ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడులు

తుర్కపల్లి : పంటల మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య అన్నారు. మంగళవారం దత్తాయిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్, వ్యవపాయశాఖ అధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రమ్యశ్రీ, చంద్రహస్, ప్రణతి, రాజ్‌గురు,ఏంఏఈ ఉమాశ్రీ,ఏఈఓలు జేస్సీ, తిరుమలరావు, రైతులు నరేందర్,రాంరెడ్డి, దూస్సింగ్, సూదవయ్య, రాజయ్య, వెంకటస్వామి, బాల మల్లేశం పాల్గొన్నారు.

యూరియా వాడకం తగ్గించాలి

సంస్థాన్ నారాయణపురం : పంట సాగులో యూరియా వాడకం తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్పందన్ భట్ అన్నారు. మంగళవారం మహ్మదాబాద్ గ్రామంలో రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ వర్షితరెడ్డి, ఏఈఓ శివకుమార్, పీ ఏసీఎస్ డైరక్టర్ ముత్యాల అంజయ్య పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళి


భువనగిరిటౌన్ : నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ సేవా దళ్ అధ్వర్యంలో మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నా యకులు ప్రమోద్ కుమార్, పిట్టల బాలరాజ్,బర్రె జహంగీర్, ప్రకాష్ టౌన్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, నాయకులు ఎండీ.ఖయ్యూం, నల్ల నర్సింహ, శామకూర రాజయ్య, ఉండాటి సత్యనారాయణ, లగ్గోని వెంకటేశం, ఎండీ చాంద్‌పాష, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : స్వర్గీయ మాజీ ప్రధాని నెహ్రూ వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఆడెపు లక్ష్మీనారాయణ, శ్రీశైలం, నెమిల కేదారి, పొట్టబత్తిని వెంకటేశం, రేగు సిద్దులు, ఐరేణి నవీన్, తయ్యబ్ ఆలీ, పోచయ్య పాల్గొన్నారు.

రామన్నపేట: మండల కేంద్రంలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని నిర్వహించారు. పాత బస్టాండ్ ఆవరణలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, నాయకులు వనం చంద్రశేఖర్, గోదాసు సుగ్రీవులు, ఎండీ నాజర్, నాగులంచె సత్యనారాయణ, ఎండీ జానీ, కొత్తపల్లి అబ్రహంకుమార్, గౌలుసుల ప్రసాద్, నోముల ప్రవీన్, యశ్వంత్, మత్స్యగిరి, దస్తగిరి, పరశురాములు, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, రాజేష్, యాదగిరి, రిజ్వాన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఈద్గా వద్ద ఏర్పాట్లు చేయాలి

భువనగిరిటౌన్ : జూన్ 7న బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈద్గా, మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షరీఫ్ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రంఅందజేశారు.

యూ ట్యూబర్‌పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

భువనగిరిటౌన్ : మహ్మద్ ప్రవక్తపై అణుచిత పోస్టులు పెట్టిన యూ న్యూస్ యూ ట్యూబర్ చిలుక ప్రవీణ్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ ముస్లీం జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలాఉద్దీన్, ఇక్బాల్ చౌదరి, మౌలానా ఫెరోజ్, ఎండీ ఖాజం, సజీఉద్దీన్, అతహర్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

రాజాపేట : మండంలోని చల్లూరులో మంగళవారం ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద సిద్దిపేట జిల్లా నుంచి తీసుకొచ్చిన 11లీటర్ల మద్యాన్ని ప ట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నిరోష తెలిపారు.

చింత చెట్లు తగులబెట్టిన వారిపై కేసు నమోదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు సమీపంలో రైతు గుంటి అయిలయ్య వ్యవసాయ భూమిలో ఉన్న రెండు చింత చెట్లను తగులబెట్టిన బీసు యాకయ్య, అతని కుమారుడు భాస్కర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నాగరాజు మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ నెల 19న అయిలయ్య మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో రెండు చింత చెట్లను తగులబెట్టారని తెలిపారు. రైతు అయిలయ్య ఫిర్యాదు మేరకు విచారించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మిదేవికాల్వ గ్రామానికి చెందిన నిమ్మల చిన్న వీరయ్య గత సంవత్సరం ప్రమాదవశాత్తు బురదమడిలో మృతి చెందాడు. టీజీబీ బ్యాంకు నుంచి మంజూరైన రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును బ్యాంక్ మేనేజర్ బి. రాజేందర్ ప్రసాద్ సీనియర్ మేనేజర్ ఆపరేషన్ సూరజ్ భూటో , డీఓఎఫ్ఐసి విష్ణువర్ధన్, ఎస్‌బీఐ జనరల్ సీఎస్ఎం జిలాని పాష మంగళవారం మృతుడి భార్య శంకరమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ కె. నాగార్జున ,ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీడీఎం శ్యాం ఉన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన శ్రీ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూత్ ఫైర్ సేవా సహకారంతో మంగళవారం నలుగురు దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌రెడ్డి , ఉపాధ్యక్షులు మనోజ్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు చందురెడ్డి తదితరులు ఉన్నారు.

ముదిగొండ రాములుకు నివాళి

భువనగిరి : మండలంలోని బస్వాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ముదిగొండ రాములు వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి రాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మీ, శివకుమార్, ఠాకూర్, అశోక్ , మాజీసర్పంచ్‌లు ఉడుత సత్యనారాయణ, కస్తూరి శ్రీశైలం, కస్తూరి పాండు, సోమన సబిత, దాసరి లక్ష్మయ్య, పట్ల రమేష్, ఉడుత రామచందర్ పాల్గొన్నారు.

యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

సంస్థాన్ నారాయణపురం: క్రమం తప్పకుండా యోగా చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంత జీవన శైలిని పొందవచ్చని ఆయుర్వేదిక్ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ కవిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సైదులు, ఝాన్సీ, సరిత పాల్గొన్నారు.

గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను గగ్రామ భల్లోనే ఎంపిక చేయాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కనుముకుల పంచాయతీ కార్యదర్శి నర్సింహకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, పురుషోత్తంరెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆవుల అక్రమ రవాణా అడ్డగింత

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని రహదారులపై సంచరిస్తున్న ఆవులను కొందరు వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి ట్రక్కులో ఎక్కించి ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా హిందూ సంఘాల కార్యకర్తలు అడ్డుకున్నారు. స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో ఆవులను తాళ్లతో కట్టివేయగా.. హిందూ సంఘాల కార్యకర్తలు అక్కడకు చేరుకుని తాళ్లను విప్పేసి ఆవులను తరిమివేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఆవుల అక్రమ రవాణాపై దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, పట్టణంలో సంచరిస్తున్న ఆవులను గోశాలకు తరలించాలని భజరంగ్‌దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బింగి భరత్‌కుమార్, పట్టణ కన్వీనర్ నెమిల నవీన్ కుమార్, వీహెచ్‌పీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ సాల్వేరు వేణు ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్, డీసీపీ, ఏసీపీ, మున్సిపల్ కమిషనర్లకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. పోలీసులు ఇరువర్గాలతో వేర్వేరుగా చర్చించి శాంతిభద్రతలకు సహకరించాలని సూచించారు. అనంతరం శాంతి సంఘం సమావేశం నిర్వహించి ఆవుల అక్రమ రవాణాకు పాల్పడవద్దని పేర్కొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతుల ఆందోళన


పాలశీతలీకరణ కేంద్రం గేటుకు తాళం వేసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

మోత్కూరు : పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాగిబావి గ్రామానికి చెందిన పాడి రైతులు మంగళవారం మోత్కూరులోని పాలశీతలీకరణ కేంద్రం గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. పాల ట్యాంకర్‌ను లోపలికి వెళ్లకుండా అడ్డుకొని ఆందోళనకు దిగారు. రాగిబావి పాల సొసైటీకి రావాల్సిన పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. మేనేజర్ ఉమా మహేశ్వర్ పాడి రైతుల వద్దకు వచ్చి సముదాయించే ప్రయత్నం చేశారు. అయినా పాడి రైతులు వినకపోవడంతో మార్చి నెలకు చెందిన పాల బిల్లులకు సంబంధించి రూ.1.50లక్షల చెక్కు సొసైటీకి చైర్మన్ అరిగె చంద్రమ్మకు అందజేయడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు ఎలగ యాదిరెడ్డి, పసునూరి సోమిరెడ్డి, పసునూరి సత్తిరెడ్డి, గంట వెంకట్‌రెడ్డి, పుట్ట ఉపేందర్‌రెడ్డి, మెండు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ పట్టణ, మండల యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలపై చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంకల మహేష్ నాయకులు శ్రీను,యాస సంతోష్ రెడ్డి, మోత్కుపల్లి అజయ్, రొయ్యల పవన్, తుమ్మల వినోద్, భూషపక మనీష్, అరిగే విక్రాంత్, సురేష్ ముదిరాజ్, ఉదయగిరి ఆకాష్, రసాల లింగస్వామి,సుమన్, వేణు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తూకాలు వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు రవాణా చేయాలన్నారు. ఆయనవెంట ఏఓ మంఅంజనేదేవి, రెవెన్యూ అధికారులు కరుణాకర్ రెడ్డి, నగేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం రికార్డులను పరిశీలించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, మాజీ సర్పంచ్ పూస బాలనర్సింహ, ఎపీఎం రాంప్రసాద్, ఆర్ఐ రాజేశ్వర్, సీసీ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.